# వర్షం కురిసిన ఆ రాత్రి

— కోనేని కమల

దాదాపు రెండు గంటలనుంచి ఏకధారగా కురుస్తోంది వాన

ఆకాశం నల్లగా వుంది గున్న ఏనుగుల్ని మైమరపిస్తూ గుంపులు గుంపులుగా కారు మబ్బులు కదులుతున్నాయ్ నడుమ మెరుపు తీగలు "ఛెమక్" మని మెరిసి మాయం అవుతున్నాయ్

ఆకాశం చిలుపడిందా అన్నట్లు వర్షంధారలు కట్టి ఏకబిగిని కురుస్తోంది

చల్లటిగాలి.... వుండి వుండి ఫెళఫెళార్భాటాలతో వురుములు!

కిటికి దగ్గర కూర్చుని బయటికి రోడ్డు వెంబడి చూస్తున్నాడు మోహన్

ఎదురుగా వున్న పెద్దరావిచెట్టు బాగాతడిసి ఆకుల సందునుంచి జల్లుగా నీళ్ళు రాలుతున్నాయ్. నున్నటి తారురోడ్డు చక్కగా కడిగినట్లు మెరుస్తోంది రోడ్డు మీద పారే నీళ్ళు సహితం స్వచ్ఛంగా కాలువ కడుతున్నాయ్

పెద్దవర్షం.... సుమారు రెండు మూడు దుక్కుల వర్షం కురిసి వుంటుంది.

దాదాపు రెండు మూడు గంటల నుంచి అల్లా కిటికీ దగ్గరే నిశ్చలంగా కూర్చుండి పోయ్యాడు మోహన్.

**ఆమె కట్టుకున్న తెల్లటి మెత్తటి చీర, జాకెట్టు సగం తడిసి ఒంటికి అతుక్కుని తెల్లగా గుండ్రంగావున్న ఆమె భుజాలని గుండెని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒంకీలుతిరిగిన జుత్తులోంచి వర్షపునీరు చుక్కలు చుక్కలుగ జారి సన్నటి తలనూనె పరిమళంతోకలిసి వింతసువాసన వేస్తోంది**

అలా వర్షం కురుస్తుంటే.... ఆ నీటిధారల కేసి ఆర్తిగా ఎంత సేపు చూసినా ఏదో అవ్యక్తమైన వేదన అతడ్ని విడిచి పెట్టదు అల్లా వర్షం కురిసిన రాత్రి.... తనివితీరని మమకారంతో అతని మనసు చిత్రమైన స్తబ్దతకి లోనవుతుంది. శరీరంలోని అణువు అణువునా ఒక వింత అనుభూతిని రేకెత్తించే సన్నని బాధ! అనిర్వచనీయమైన మూగ వేదన మనసుని కలవరపెడ్తుంది

సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం యాదృచ్ఛికంగా జరిగిన ఒక చిన్న సంఘటన అతని హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయింది చెక్కు చెదరని శిలా శాసనంలా అతని మస్తిష్కంలో ముద్ర పడిపోయింది. ఆరోజుకూడా సరిగ్గా ఇలాగే పెద్ద వర్షం వచ్చింది అప్పుడే జరిగింది ఆ అద్భుతమైన సంఘటన!

అది మొదలు ...ఎప్పుడు వర్షం వచ్చినా మోహన్‌కి అదే ఆలోచన.... అదే అనుభూతి గుండెని కలవర పెడుతుంది చిత్రంగా అతని మనసు మూగబోతుంది.

ఇప్పుడు 'మోహన్' అంటే నూనూగు మీసాల నూత్నయవ్వనంలో వున్న నవయువకుడేం కాదు అతని వయసు పలభై దాటి రెండేళ్ళు అయ్యింది. అయినా ఇంతవరకూ పెళ్ళి చేసుకోలేదు కారణం బాధ్యతలు. చిన్నతనంలోనె తండ్రిపోయాడు. ఎనిమిది మంది సంతానంలో మోహన్ పెద్దకొడుకు తండ్రి పోయాక ఇంటర్‌తో చదువు చాలించి తండ్రి ఉద్యోగానికి వారసుడు అయ్యాడు. తల్లి పెళ్ళి చేసుకోమని వేధించింది. ఆవిడకి కోడలు కావాలని మనసు

"ఇంతమందికీ తినగా లేంది నీ పెళ్ళానికి ఓ ముద్ద మిగల్దా? ఎలాగూ మా బాధ్యతలు నీకు తప్పేవి కావు అంత మాత్రాన నువ్వు పెళ్ళెందుకు మానుకోవాలి?" అంటూ అనుక్షణం పోరేది

కాని మోహన్ తల్లి మాట పెడచెవిని పెట్టాడు. చెల్లెళ్ళకి పెళ్ళిచేసి అత్త వారిళ్ళ పంపాడు. తమ్ముళ్ళని చదివించి ఉద్యోగాల్లో పెట్టేసరికి అతని తల పండిపోయింది.

అయినా తల్లి మోహన్‌ని పెళ్ళి చేసుకోమని పోరటం మానలేదు.

కాని అప్పటికే మోహన్‌లో పెళ్ళిఇచ్ఛ చచ్చిపోయింది బాగా చదువుకుని పెద్ద ఉద్యోగస్తుడ్ని అవుదామనుకున్న అతనికి తండ్రి హఠాన్మరణం అశనిపాతం అయ్యింది. స్వేచ్ఛగా ఆకాశంలో ఎగిరే పిట్ట రెక్కలు విరిగి నేల కూలినట్లు అయ్యింది అతని జీవన గతి మోయలేని బాధ్యతల బరువుతో కృంగిపొయ్యాడు బాధ్యతలు తీరి సంపాదన పెరిగేసరికి వయసు నలభై దగ్గర పడింది తల్లి పోరటం మానలేదు మోహన్‌లో కలకలం రేగేది!

"పోనీ.... పెళ్ళిచేసుకుంటే; నా భార్య నా పిల్లలు అన్న అనుభూతి వుంటుందికదా;" అని మనసు అప్పుడప్పుడు ప్రలోభ పడుతూ వుండేది. కాని ఆ కోర్కెకూడా మొగ్గలోనే త్రుంచుకుపోయింది ఒకసారి మోహన్‌కి మైల్డ్‌గా హార్టుఎటాక్ వచ్చింది.

"ఇంకొకసారి వస్తే ప్రమాదం. చాలా జాగ్రత్తగా వుండాలిమోహన్ బి బ్రేవ్...." అని డాక్టర్ భుజం తట్టాడు.

అంతే!

కుండెడు పాలల్లో విషపుచుక్క కలిసినట్లు మోహన్‌లో పెళ్ళికోరిక పూర్తిగా చచ్చిపోయింది.

మొన్నటిదాకా చెల్లెళ్ళు తమ్ముళ్ళు బాధ్యతలతో అలసిపొయ్యాడు. ఇప్పుడే కాస్త గాలి పీల్చుకుంటున్నాడు తిరిగి తను పెళ్ళి చేసుకుంటే మళ్ళీ సంసారం పిల్లలు.... మోహన్ భీరువుకాడు. కాని "తన ఖర్మకాలి మళ్ళీ

గుండెనొప్పివస్తే? కన్నుమూస్తే? భార్య గతేమిటి?" అన్న ఆలోచన అతడ్ని భయకంపితుడ్ని చేస్తోంది.

అందుకే "పెళ్ళి" అన్న పదాన్ని పూర్తిగా తన జీవితంలోంచి తుడిచి పెట్టేశాడు. అట్లా అని అతడు స్త్రీ సుఖం అంటే ఏమిటో తెలియకుండా లేడు కోర్కె కలిగినప్పుడు తీర్చుకుంటూనే వున్నాడు మూడు సంవత్సరాలక్రితం తల్లి కూడా మరణించింది. ఇప్పుడు ఒంటరివాడు.

కాని.... "పెళ్ళి" అనగానే నాటికి నేటికి అతనికి ఒక తియ్యని అనుభూతి కలుగుతుంది.

ఆరు సంవత్సరాలు.........

సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం.... ఏం జరిగింది?

.... .... .... .... ....

ఇలాగే ఒక అందమైన సాయంత్రం....

జోరున వాన కురుస్తోంది.

వాన ఉధృతం క్షణక్షణానికి పెరిగిపోతోంది.



ఇంట్లో మోహన్ ఒక్కడేవున్నాడు. అతని తల్లి వూరికి కూతుళ్ళ దగ్గరికి వెళ్ళింది.

చల్లటిగాలి ఎడా పెడా కొడుతోంది. కిటికీ తలుపులు దణదణ శబ్దం అవుతున్నాయ్.

మోహన్ లుంగి పైకెట్టి కిటికీ తలుపులు గట్టిగా బిగించాడు వీధి గుమ్మంలోంచి సన్నని వెలుగు గదిలో పడుతూంది మిగతా అంతా మసక చీకటి

ఆ చీకట్లోనే అగ్గిపెట్టె వెతికి కొవ్వొత్తి వెలిగించి టేబిల్ మీదవుంచాడు అంతలోనే ఫెళ ఫెళార్భాటాలతో మన్నుమిన్ను ఏకంఅయ్యేలా గుండెల్ని బ్రద్దలుచేస్తూ "ధన్‌న్...." మంటూ భూమి అదిరేలా భయంకరంగా దగ్గర్లో-చాలా దగ్గర్లో పిడుగుపడింది. వెంటనే కళ్ళు మిరిమిట్లు కొలిపేకాంతి.

అంతే!

సరిగ్గా అదేసమయంలో.... ఒక అమ్మాయి రివ్వున గదిలోకి దూసుకుని వచ్చి సుడిగాలిలా రెండు చేతుల్తోటి మోహన్‌ని చుట్టేసింది. భయంతో ఆమె ఆపాదమస్తకం ఒణికిపోతోంది

అంతవరకు ఆమె మోహన్ గదిముందు అరుగువారిగా నిల్చుంది కాని అతను గమనించలేదు. అసలేఅజల వర్షంలో ఒంటరిగా.... పిడుగుపాటుకి తాళలేక భయంతో రివ్వున లోపలికివచ్చి ఎదురుగా కనుపించిన వ్యక్తిని వాటేసుకుంది. అతను మగా? ఆడా? పరిచితుడా? అపరిచితుడా? అన్న ధ్యాసలేదు భయంతో తోడు దొరికిందన్న ఆర్తి తప్పించి వేరే ఆలోచన ఆమెకి ఆ సమయంలో రాలేదు

మోహన్‌ది కూడా దాదాపు అదేపరిస్థితి. అయాచితంగా కౌగిలిలోకి వచ్చిన యువతిని అలవోకగా రెండుచేతులా బిగించి దగ్గరకి తీసుకున్నాడు

ఆమె కట్టుకున్న తెల్లటి మెత్తటి చీర. జాకెట్టు సగంతడిసి ఒంటికి అతుక్కుని తెల్లగా గుండ్రంగావున్న ఆమె భుజాలని, గుండెని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒంకీలు తిరిగిన జుత్తులోంచి వర్షపు నీరు చుక్కలు చుక్కలుగ జారి సన్నటి తలనూనె పరిమళంతో కలిసి వింత సువాసన వేస్తోంది

ఆ పాద మస్తకం కంపిస్తూ పిడుగుపాటుకి బెదిరి లోపలికి రివ్వునవచ్చింది. ఆ పిడుగు పడినప్పుడు పెద్ద వెలుతురు.... కళ్ళు మిరిమిట్లు గొలుపుతూ జగత్తుని ప్రకాశవంతం చేస్తూ మెరిసి మాయంఅయ్యింది. అదే క్షణంలో ఆమె కెవ్వుమన్న శబ్దం మోహన్ చెవులని తాకింది.

చేతిలో అగ్గిపెట్టె జార్చి వెనక్కి తిరిగే సరికి ఆమె అతడికి చాలా దగ్గర వచ్చేసింది

అంతే! ఒక విధమైన ఉద్వేగంతో మోహన్ రెండు చేతులూచాచి ఆమెని దగ్గరికి తీసుకున్నాడు తడిసిన తెల్లటి పావురంలా ఆమె అతని చేతులమధ్య ఒరిగిపోయింది.

ఫెళఫెళా రావంతో పిడుగు....

ఆ వెనువెంటనే మెరుపు....

ఆమె అతని కౌగిలి ....

అన్నియాదృచ్ఛికంగా రెప్పపాటులో జరిగిపొయ్యాయి-

ఆమె వెచ్చని వూపిరి మోహన్‌కి గిలిగింతలు పెడుతోంది ఆమె త్తని గబ్బరు లాంటి శరీరం తాకి మోహన్‌లో వింత అనుభూతులు రేకెత్తిస్తోంది. తెల్లటి చీరలో ఆమె నిండైన శరీరం.... అతని బలమైన రెండు చేతుల మధ్య ఇమిడి పోయింది.

పులకాంకితుడైన మోహన్ ఆమె పెదవుల మీద ఆ రిగా ముద్దు పెట్టుకున్నాడు.

అంతే!

అప్పటికి స్పృహ వచ్చిన దానిలా చప్పున అతన్నుండి విడివడి రివ్వున వేగంగా మెరుపులా వీధిలోకి దూసుకుని పోయింది! విద్యుల్లతలా ఎలా వచ్చిందో అలాగే వెళ్ళిపోయింది.

అట్లా వూహించని మోహన్ ఉగ్రాంతుడయి పొయ్యాడు. అతని తియ్యని కల చెదిరి పోయింది. గాఢ సుషుప్తిలో మేలు కొలుపు అయ్యింది అట్లా వూహించి వుంటే జాగ్రత్త పడేవాడు ఆ షైని అంత తేలిగ్గా అంత తొందరగా వెళ్ళ నిచ్చేవాడు కాదు మోహన్‌కి గొప్ప ఆశాభంగం అయ్యింది. వెళ్ళిపోతున్న ఆమె వైపు నిస్పృహాయంగా చూస్తూ వుండి పోవటం మినహా ఏమి చెయ్యలేకపొయ్యాడు. ఆమె వెంట అతని మనస్సుకూడా వెళ్ళినట్లే శూన్యంగా మిగిలిపొయ్యాడు. ఆమెని ఆపే స్వతంత్రం లేదు. తాను చేసింది తప్పు పని! ఒక పరాయి ఆడపిల్లని అట్లా పెదవుల మీద



మనవి

మంత్రిగారు ఉపన్యాసంముగిస్తూ "సర్వే జనా సుఖినో భవంతు" అన్నారు

వెంటనే ముందువరసలో రెవిన్యూవాళ్ళు లేచినిలబడ్డారు

"అయ్యా సర్వే డిపార్టుమెంటువాళ్ళ గురించే చెప్పారు. మా రెవిన్యూవాళ్ళ గురించి సెలవివ్వారుకాదు" అని మనవి చేసుకున్నారు.


—వి.బి.నరసింహారెడ్డి (గుంటూరు)


"ముద్దు" పెట్టుకోవటం ఏమిటి? పూలనిచూసి గండు తుమ్మెద ఝుంకారనాదం ఆలపించినట్లు ఒక దివ్యానుభూతి అతడ్ని ఆ క్షణంలో వున్మత్తుడ్ని చేసింది. కొద్ది క్షణాలు.... స్వర్గంలో విహరించినట్టు.... ఒక కమ్మనికల...

కాని.... కాని.... ఆమె నిష్క్రమణతో.... ఆ మధుర స్వప్నం చెదిరి పోయింది. స్వర్గం నుంచి ధబ్బున భూమిపై పడినట్లు అయ్యింది మోహన్ పరిస్థితి.

అప్పుడప్పుడు స్త్రీని తాకుతూనే వున్నాడు. కాని ఇంత అనుభూతి ఎన్నడూ కలగలేదు. అతని హృదయం అంతగా ఎన్నడూ స్పందించలేదు. డబ్బుపెట్టి కొన్నప్పుడు లభించే ఆనందం కాదిది. అయాచితంగా లభించిన అనుభూతి ... అనుభవం! వసంతంలో గండు కోయిల లేతమావి చిగురులు మెక్కి పరవశంగా మోహంతో జంట కోయిల్ని పిలుస్తూ పాడే పాట! నల్లని మొయిలు చూసి మయూరం పురివిప్పి ఆడే ఆట....

మోహన్ గుండెల్లోంచి వచ్చిన అపురూపమైన ఆనందం.... ఆ అమ్మాయి.... అపరిచిత స్త్రీ.... అతడి కౌగిలిలో కరిగిన క్షణం.... ఆ మధుర ఘడియ మోహన్ హృదయంలో శాశ్వతంగా చెరగనిముద్ర పడిపోయింది "మెరుపు వెలుగులో చెలి కన్నులలో బితర చూపులు కనపడుకుంటే...." చెప్పలేని ఆ హాయి ఎంతటిదో అతనికి అప్పుడప్పుడు జ్ఞాపకం వస్తూనే వుంటుంది. ఇన్నాళ్ళుగ మూతపడిన మోహన్ హృదయ మందిరం యొక్క వాకిలి సన్నగా





## అవసరం

రైలు వెళుతోంది
"మీరు దిగాల్సిన స్టేషన్ తెలవారుజామున నాలుగున్నరకొస్తుంది నాలుగు గంటలకు మిమ్మల్ని లేపమంటారా?" అడిగాడు అప్పారావు. సుబ్బారావుని
"అవసరంలేదు రోజూ నాలుగు గంటలకు లేవడం నాకలవాటే" అన్నాడు సుబ్బారావు
"అయితే దయచేసి నన్ను నాలుగుగంటలకు లేపుతారా?" అడిగాడు అప్పారావు

—వి. వి నరసింహారెడ్డి (గుంటూరు)

తెరుచుకున్నట్లు. ఆ వాకిటగుండా మహారాజ్ఞిలా నడిచి వచ్చి అతని హృదయ పీఠాన్ని అధిష్ఠించ వలసిన దేవత "ఆమే" అయినట్లు అతనికి అనిపిస్తుంది కాని... ఆమె ఎవరో... ఏమిటో? ఎక్కడో?

డబ్బు తీసుకుని తనని సుఖపెట్టిన ఆడవాళ్ళు ఎవరూ అతనికి పొరపాటున కూడా జ్ఞాపకం రారు ఒకసారి వెళ్ళిన చోటుకి మళ్ళీ వెళ్ళడు కాని.... "పెళ్ళి సంసారం.... భార్య" అనుకోగానే ఎందుకో ఆ వర్షం కురిసిన సాయంత్రం... సగం తడిసిన తెల్లటి చీరలో పచ్చగా బొద్దుగా వున్న ఆ అమ్మాయి మెత్తటి శరీరం జ్ఞాపకం వచ్చి అతని మనసుని కలవర పెట్టి అశాంతిపాలు చేస్తాయి మళ్ళీ ఒక్కసారి ఆమె కనిపిస్తే? అపూర్వమైన దివ్యానుభూతి ఇంకొక్కసారి చవి చూపితే ఆ రాత్రి... ఆ మెరుపు వెలుగులో ఆ అమ్మాయి ముఖం స్పష్టంగా చూశాడు రోడ్డుమీద ఏ అమ్మాయి మెదిలినా ఆ పోలికల కోసం వెతుకుతాడు. కాని... కాని... ప్చ్

అది మొదలు ఎప్పుడూ సాయంసంధ్యలో వర్షం కురిసినా అతని ఒంటరితనాన్ని వేలెత్తి చూపుతూ ఆ అమ్మాయి జ్ఞాపకం వస్తుంది. మనసు చిత్రంగా మూగబోతుంది. గత అనుభూతుల్ని నెమరు వేస్తుంది

"ఎవరు నువ్వు? దేవతవా? మళ్ళీ ఒక్కసారి... ఈ దీనుడికి.... ఈ ఒంటరికి.... ఈ గుండె బలహీనుడికి ... కనిపించ కూడదూ? శ్మశానంలో వసంతంలా.... చీకటి లో చిరుదీపంలా.... మళ్ళీ ఒక్కసారి ..."

కనుపించని దేవుళ్ళకి చేతులెత్తి మొక్కుకుంటాడు

అయినా....

"ధన్ న్.... " కిటికీ రెక్కగట్టిగా కొట్టుకుంది.

గాలి విసురికి వర్షపుజల్లు ఏటవాలుగా ఒరిగి మోహన్ మొహంనిండా పడి శరీరాన్ని తడిపింది.

ఛప్పున ఆలోచనుంచి తేరుకుని కుర్చీని కిటికీకి కాస్త దూరంగా జరుపుకున్నాడు.

వర్షం ఇంకా ధారలగా కురుస్తూనే వుంది.

ఆ రోజూ ఇలాంటి వర్షంలోనే కదూ ఆ అమ్మాయి పరిగెత్తుకుని వచ్చింది. మెరుపులా తన్ని మురిపించింది!

అసలు.... ఆమె ఎవరు?

ఇప్పుడు క్కడ వుంది?

పెళ్ళి చేసుకుందా?

లేక తనలాగే ఒంటరిగా.... "నా" అన్నవారు లేకుండా.... ఉహుం... తనంత దురదృష్టవంతుడు ఎవ్వరూ వుండరు. ఆమె చక్కగా పెళ్ళి చేసుకుని వుంటుంది ఈ వర్షంలో ఈపాటికి భర్త వెచ్చని కౌగిలిలో ఒదిగి వర్షపు సాయంత్రాన్ని ఆహ్లాదంగా అనుభవిస్తూ వుండి వుంటుంది.

ఎవరో ఆ అదృష్టవంతుడు....!?

కాని....

ఇలాంటి వర్షపు రాత్రి ఎప్పుడైనా.... పొరపాటుగానయినా "ఆమె"కి తను జ్ఞాపకం వస్తాడా? భయంతో తన కౌగిలిలో గువ్వలా ఒదిగిన క్షణం. తన వెచ్చటి పెదవుల రాపిడి.... అల్లరి కౌగిలింత.... తన బలమైన చేతుల స్పర్శ...

మోహన్ పెదవులు సన్నని చిరునవ్వుతో విచ్చుకున్నాయ్

ఆపాటి ఆలోచనకే అతని హృదయం స్పందించింది 'ఆమెకి తను జ్ఞాపకం వస్తాడు' అనుకుంటే గుండె థ్రిల్లింగ్‌గా పులకించింది.

అంతటి దివ్యానుభూతిని చవిచూపిన ఆమెపై అంతులేని మమకారం పుప్పొడిలా పొంగింది

చప్పున కిటికీలోంచి చేతిని చాచి ధారగా కురుస్తున్న వరం నీటిని అల్లరిగా అటు ఇటు చిమ్మి కొట్టాడు.

ఆ చల్లటి వర్షపు నీటిధారల్ని తాకుతుంటే ఆమె మెత్తటి.... రబ్బరు లాంటి శరీరాన్ని మృదువుగా తాకుతున్నట్టే అనుభూతి....

పరవశంతో ఆ చేతిని చెక్కిళ్ళకి అద్దిగా రాచుకుని కళ్ళు మూసుకున్నాడు మోహన్

వర్షం ధారగా కురుస్తూనే వుంది-

నులివెచ్చని కోర్కెల్ని రేపుతూ చల్లటి గాలి వీస్తూనే వుంది!....

*

